**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

10.02.2017
హైదరాబాదు

**శ్రీ భన్వర్‌లాల్ గారు,**
చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,
ఆంధ్రప్రదేశ్,
హైదరాబాదు.

**ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో ఎలక్షన్ కమీషన్‌కు ఇచ్చిన రిప్రజంటేషన్ ప్రచురణార్థం పంపుతున్నాము. జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి**

ఆర్యా!

త్వరలో ఆంధ్రప్రదేశలో జరగనున్న శాసనమండలి పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికల్లో ఓటర్ల నమోదులోనూ మరియు పోలింగ్ బూత్‌ల కేటాయింపులకు సంబంధించి జరిగిన లోపాలను, మరికొన్ని ఇతర విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. వీటిని పరిశీలించి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

1) పట్టభద్రుల ఓటర్ల నమోదులో అర్హులు కానివారు, సరైన సర్టిఫికేట్స్ లేనివారు వేలాది మంది ఉన్నారు. ప్రత్యేకంగా కర్నూలు, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాల్లో వీటికి సంబంధించిన ప్రతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. అయినా వాటిని సరిదిద్దేందుకు తగు చర్యలు తీసుకోవడం లేదు.

2) ఉపాధ్యాయ ఓటర్ల నమోదులో సరైన సర్వీస్ సర్టిఫికేట్స్ లేకుండా, సంబంధిత అధికారుల కౌంటర్ సంతకం లేకుండా అనేక మంది ఉన్నారు. ప్రత్యేకంగా ప్రయివేటు స్కూళ్ళు, కాలేజీల్లో పనిచేస్తున్న టీచర్లు ఈ రకంగా నమోదు అయ్యారు. చిత్తూరు జిల్లాలో మా దృష్టికి వచ్చిన 189 ఓటర్ల లిష్టును సంబంధిత జిల్లా అధికారులకు సమర్పించడం జరిగింది. తక్షణమే వాటిని తొలగించాలి.

3) మార్చి 9న ఇంటర్ మీడియట్ పరీక్షలు ఉన్నాయి. ఫలితంగా టీచర్ మరియు పట్టభద్రుల ఓట్లు వేసేదానికి ఆటంకంగా ఉన్నది. కావున ఆ పరీక్ష తేదీని మార్చవలసిందిగా కోరుతున్నాము.

4) ఫైనల్ ఓటర్ లిష్టును ఈ నెల 20వ తేదీకి ఇస్తామని జిల్లా ఎన్నికల అధికారులు చెబుతున్నారు. ఆ లిష్టులో అనర్హులైన వారు ఉంటే వారిని తొలగించేందుకు అవకాశం ఉందా అనే విషయంలో పలు సందేహాలు ఉన్నాయి. అందువలన తుది ఓటర్ల లిష్టులో తప్పు ఒప్పులను సరిదిద్దేందుకు, అనర్హులను తొలగించేందుకు వీలుగా అదనపు సమయం ఇవ్వాలని కోరుతున్నాము.

5) గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా మార్చి 9న సెలవు దినంగా ప్రకటించాల్సిందిగా కోరుతున్నాము. అప్పుడే వీలయినంత ఎక్కువ మంది ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

6) అనేక చోట్ల నివాస స్థలాన్ని బట్టి పోలింగ్ కేంద్రం కేటాయించకుండా వేరే ప్రాంతాల్లో కేటాయించారు. ఫలితంగా ఓటర్లు అనేక వ్యయప్రయాసాలకు లోనుకావాల్సి వస్తుంది. కావున నివాస ప్రాంత ప్రాతిపదికననే పోలింగ్ కేంద్రాలను కేటాయించాలి. దానికి సంబంధించి వివరాలను ఇప్పటికే జిల్లాల్లో అందజేయడం జరిగింది.

\- పై అంశాలను పరిశీలించి పరిష్కారానికి తగు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(వై వెంకటేశ్వరరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు